క్లుప్తంగా

జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటాలి

భైంసాటౌన్: ఇటీవల నిర్మల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో బాసరలోని నాగభూషణం పాఠశాల విద్యార్థులు(అవినాష్, మనీశ్) ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను అభినందించి జాతీయస్థాయిలోనూ సత్తా చాటాలని సూచించారు. కార్యక్రమంలో యోగ టీచర్ మల్లేశ్, హెచ్‌ఎం బాబురావు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

సారంగపూర్: మండలంలోని చించోలి(బి) గ్రా మ సమీపంలో ఉన్న దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో నిర్వహించే కమ్యూనిటీ హెల్త్ వర్కర్(సీహెచ్‌డబ్ల్యూ) శిక్షణ కార్యక్రమానికి మ హిళలు దరఖాస్తు చేసుకోవాలని ప్రాంగణం అ ధికారిణి విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. రెండు నెలల పాటు సాగే ఈశిక్షణకు 18–35 ఏళ్ల మహిళలు అర్హులని పేర్కొన్నారు. ఈనెల 25లో గా పదో తరగతి మెమో, నాలుగు పాస్‌ఫొటోలు, ఆధార్ జిరాక్స్‌లను కేంద్రంలో సమర్పించాలని సూచించారు. అర్హుల జాబితా రూపొందించి వెల్లడిస్తామని వివరించారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



బెల్లంపానకం పారబోస్తున్న సిబ్బంది

ఖానాపూర్: మండలంలోని పాతఎల్లాపూర్, సత్తనపల్లి, బీర్నంది, కొమ్ముతండా, సేవ్యా నాయక్ తండాల్లో పలు గుడుంబాస్థావరాలపై శుక్రవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా 200 లీటర్ల నల్లబెల్లం పానకం ధ్వంసం చేశారు. 5 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై వసంత్‌రావు తెలిపారు. అనంతరం పలు కేసుల్లో పట్టుబడిన 13 మందిని తహసీల్దార్ సుజాత ఎదుట బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది సాయన్న, రవీందర్, రాజేందర్, కల్పన ఉన్నారు.

ముందస్తు బతుకమ్మ వేడుకలు



ఖానాపూర్‌లో బతుకమ్మలతో విద్యార్థులు

ఖానాపూర్/దస్తురాబాద్/కడెం/భైంసారూరల్: వివిధ పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఖానాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, దస్తురాబాద్ కేజీబీవీలో, కడెం మండలం నచ్చన్‌ఎల్లాపూర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో, భైంసా మండలం మాంజ్రి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆడిపాడారు. అనంతరం స్థానిక వాగుల్లో నిమజ్జనం చేశారు.

భీంరెడ్డి సేవలు చిరస్మరణీయం



మల్లాపూర్‌లో భీంరెడ్డి విగ్రహం వద్ద నేతలు

లక్ష్మణచాంద: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్మల్ ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా పనిచేసిన అయిండ్ల భీంరెడ్డి సేవలు చిరస్మరణీయమని వైద్యురాలు స్వర్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం భీంరెడ్డి 32వ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని మునిపెల్లి, మల్లాపూర్ గ్రామాల్లో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కరించి నిర్మల్ టైగర్‌గా పేరు పొందాడన్నారు. లక్ష్మణచాంద మండల ఏర్పాటుతోపాటు ధర్మారం–మల్లాపూర్, మునిపెల్లి–చామన్‌పెల్లి గ్రామాల మధ్య రోడ్ల నిర్మాణానికి కృషి చేశారన్నారు. అనంతరం అన్నదానం, మునిపెల్లి, మల్లాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. మాజీ సర్పంచులు కమల్ కోటలక్ష్మి, రవికుమార్, కేశం శ్రీనివాస్, గంగాధర్ పాల్గొన్నారు.

పనులు చేపట్టాలి

తానూరు: ఉపాధిహామీ పథకం ద్వారా రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలని ఎంపీడీవో నసీరొద్దీన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల ఉపాధిహామీ సిబ్బందితో సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు ఫారమ్‌పాండ్ నిర్మించుకొని పండ్ల మొక్కలు నాటేలా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో విశ్వేశ్వర, ఈజీఎస్ ఏపీవో శివలింగయ్య, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

బడిలో విద్యార్థుల మండలి

- శ్రీకారం చుట్టిన విద్యాశాఖ
- క్రమశిక్షణ, హాజరు, నాయకత్వం, టీంవర్క్ పెంచేలా ప్రణాళిక

జిల్లా వివరాలు
ప్రాథమికోన్నత పాఠశాలలు 84
ఉన్నత పాఠశాలలు 118
కేజీబీవీలు 18
ఆదర్శ పాఠశాలలు 01



సిద్దులకుంట పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల మండలి

మామడ: పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో నాయకత్వం, క్రమశిక్షణ, టీంవర్క్, సామాజిక బాధ్యతలను పెంచేలా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల మండలి(కౌన్సిల్) ఏర్పాటు చేయనున్నారు. పాఠశాలలకు మార్గదర్శకాలు అందాయి. విదార్థుల మండలి నిర్వహణకు ప్రభుత్వం ఒక్కో పాఠశాలకు 6,250 అందించనుంది. దీనిపై కథనం.

గ్రూపుల వారీగా విద్యార్థులు..

ప్రాథమికోన్నత స్థాయి నుంచి ఆపై తరగతులున్న పాఠశాలల్లో విద్యార్థుల మండలి ఏర్పాటు చేస్తారు. పాఠశాలను యూనిట్‌గా తీసుకుని నాలుగు గ్రూపులుగా విభజిస్తారు. మొదటి గ్రూప్ అబ్దుల్‌కలాం (రెడ్‌కలర్)గ్రూప్, శకుంతలదేవి(గ్రీన్) గ్రూప్, సీవీ రామన్(బ్లూ) గ్రూప్, రవీంద్రనాథ్‌ఠాగూర్ (యెల్లో) గ్రూప్‌లుగా ఏర్పాటు చేస్తారు. నాలుగు గ్రూప్‌లకు నలుగురు ఉపాధ్యాయులు గైడ్ టీచర్లుగా వ్యవహరిస్తారు.

ప్రతి గ్రూపునకు పాఠశాలలోని పెద్ద తరగతి విద్యార్థి కెప్టెన్‌గా, రెండో పెద్ద తరగతి నుంచి వైస్ కెప్టెన్‌ను చొప్పున నాలుగు గ్రూపులకు ఎని మిది మందిని ఎంపిక చేస్తారు. వీరిలో ఒకరు బాలుర నుంచి మరొకరు బాలికల నుంచి ఉంటారు.

నిర్వహణ ఇలా..

పాఠశాలల్లో విద్యార్థుల మండలి ఏర్పాటుతో విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల్లో రాణిస్తారని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. విద్యార్థుల హాజరు పెరిగి పర్యావరణ పరిరక్షణలో భాగమై పాఠశాలల్లో మొక్కలు నాటడం, మహనీయుల జయంతి, వర్ధంతి, పండుగలు వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు. ఈ కమిటీల్లో భాగస్వాములుగా ఉండటం ద్వారా విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, ధైర్యం అలవర్చుకుంటారు.

ఆరు క్లబ్బులకు ఆరుగురు విద్యార్థులు..

పాఠశాలలో ఎకో క్లబ్, ప్రహరీ క్లబ్, గర్ల్‌చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్, డిజిటల్ లర్నింగ్ క్లబ్, లిట్రస్, కల్చరల్ క్లబ్ లైబ్రరీ, స్పోర్ట్స్ హెల్త్ హైజిన్ క్లబ్ అనే ఆరు క్లబ్బులు ఏర్పాటు చేస్తారు. ఒక్కో క్లబ్బుకు ఒక విద్యార్థిని కార్యదర్శిగా, గైడ్ టీచర్‌గా ఒక ఉపాధ్యాయుడిని ఎంపిక చేస్తారు.

అవార్డులు..

ఈ విద్యాసంవత్సరంలో చేపట్టిన కార్యకలాపాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను నాలుగు గ్రూపుల నుంచి ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులు అందిస్తారు. నాలుగు హౌస్‌ల నుంచి విద్యార్థుల హాజరు, క్రమశిక్షణ, ప్రవర్తన పరిశీలించడంతోపాటు నాలుగు గ్రూపుల మధ్య పోటీలు నిర్వహించి విజేతలకు అవార్డులు అందిస్తారు.

కెప్టెన్ల విధులు..

కెప్టెన్ తమ గ్రూప్‌లోని విద్యార్థులకు సూచనలిస్తూ అన్నివిధాల ప్రోత్సహించాలి. సమయపాలన పాటించడం, పాఠశాల అసెంబ్లీ నిర్వహించడం, మధ్యాహ్న భోజనం పరిశీలించడం, వ్యక్తిగత పరిశుభ్రత, ఉపాధ్యాయులతో పోషకుల సమావేశాలు, నిరవహించాల్సి ఉంటుంది. ప్రతి నెల మూడో శనివారం కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తారు.

విద్యార్థులు వంద శాతం హాజరయ్యేలా చూడాలి

- ఆర్జేడీ సత్యనారాయణరెడ్డి

లక్ష్మణచాంద: పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం వందకు పెంచాలని ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ముందుగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి సిలబస్ వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటి నుంచే వార్షిక పరీక్షలకు ప్రణాళికతో చదవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. విద్యార్థులకు నిత్యం ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్‌పై డిజిటల్ పద్ధతిలో బోధన చేయాలన్నారు. గ్రంథాలయ తరగతుల టైం టేబుల్ పకడ్బందీగా ఉండాలన్నారు. విద్యార్థుల విద్యా ప్రగతిని ప్రతి నెల నిర్వహించే తల్లిదండ్రుల సమావేశంలో వివరించాలని పేర్కొన్నారు. పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఎంఈవో ఆర్.అశోక్‌వర్మ, సీఆర్పీ సుధాకర్ ఉన్నారు.



లక్ష్మణచాంద: వడ్యాల్‌లో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

పఠన నైపుణ్యాలు పెంపొందించాలి

మామడ: ఉపాధ్యాయులు బోధనోపకరణాలను వినియోగిస్తూ విద్యార్థుల్లో పఠన నైపుణ్యాలను పెంపొందించాలని ఆర్జేడీ సత్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పరిమండల్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు గ్రంథాలయ పీరియడ్ కేటాయించాలని సిబ్బందికి సూచించారు. ఉపాధ్యాయులతో సమావేశమై పలు సూచనలు చేశారు. హెచ్‌ఎం మహేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

- డీపీవో శ్రీనివాస్

సారంగపూర్: ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా ఉంటామని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సారంగపూర్‌లో స్వచ్ఛభారత్ నిర్వహించారు. తమ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని కార్యదర్శులకు ఆయన సూచించారు. ఎంపీడీఓ లక్ష్మీకాంత్‌రావు, ఎంపీఓ నజీర్‌ఖాన్, కార్యదర్శులు, వైద్యసిబ్బంది తదితరులు ఉన్నారు.

నిర్మల్‌టౌన్: స్వచ్ఛ సర్వేక్షన్–2025లో భాగంగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ అన్నారు . శుక్రవారం జిల్లాకేంద్రంలోని సోఫీనగర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు తడి, పొడి, హానికర చెత్త గురించి అవగాహన కల్పించారు. అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డానియల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు దేవిదాస్, ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న డీపీవో శ్రీనివాస్

రాయితీ సద్వినియోగం చేసుకోవాలి

- ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసాటౌన్: ప్రభుత్వం మహిళా రైతులకు 50శాతం రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందిస్తోందని ముధోల్ ఎమ్మెల్యే పి.రామారావు పటేల్ అన్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం వ్యవసాయాధికారులతో కలిసి పట్టణంలోని తన నివాసంలో మాట్లాడారు. బ్యాటరీ, పవర్ స్ప్రేయర్లు, రోటావేటర్లు, సీడ్ కం ఫర్టిలైజర్స్ టిల్లర్లు, గడ్డి కలుపు తీసే యంత్రాలు, కల్టివేటర్లను చిన్న, సన్నకారు మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ, పెద్దకారు రైతులకు 40 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన మహిళా రైతులు మండలాల వారీగా వ్యవసాయశాఖ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏడీఏ వీణ, ఏఓలు గణే, విక్రమ్, సారిక, ఏఈవో ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు అందిస్తున్నట్లు ఏవో విక్రమ్ ఓ ప్రకటనలో తెలిపారు. రోటవేటర్లు 19, బ్యాటరీ స్ప్రేయర్లు 179, పెట్రోల్ పంపులు 25, కల్టివేటర్లు 16, పవర్ వీడర్ 4, పవర్ టిల్లర్–1 అందుబాటులో ఉన్నాయని రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

భైంసారూరల్: వ్యవసాయ పరికరాల కోసం కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని భైంసా ఏవో గణేశ్ రైతులకు సూచించారు. భైంసా మండలానికి 14రోటోవేటర్లు, 179 బ్యాటరీ స్ప్రేయర్లు, 30 పెట్రోల్‌పంపులు, 16 కల్టివేటర్లు, 3 పవార్ వీడర్లు, 3 పవర్ టిల్లర్లు..కుభీర్ మండలానికి 19 రోటోవేటర్లు, 179 బ్యాటరీ స్ప్రేయర్లు, 30 పెట్రోల్‌పంపులు, 16 కల్టివేటర్లు, 5 పవార్ వీడర్లు, 1 పవర్ టిల్లర్ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు పూర్తిచేయండి

లోకేశ్వరం: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి దయానంద్ అన్నారు. శుక్రవారం మండలంలోని మన్మద్, లోకేశ్వరం గ్రామాల్లో ఇళ్ల నిర్మాణ పనులు, పీహెచ్‌సీ పరిశీలించారు. కాల్వలు, రోడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎంపీడీవో సల్మాన్‌రాజ్, ఎంపీవో సురేశ్‌చందర్‌గౌడ్, కార్యదర్శి రాజేశ్వర్ ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.45 లక్షల నిధులతోపాటు ఐకేపీ సంఘాల ద్వారా రూ.35 లక్షల రుణం మంజూరైనట్లు ఎంపీడీవో రాధ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పార్‌పెల్లిలో శుక్రవారం మేస్త్రీలతో ఎంపీడీవో సమావేశం నిర్వహించారు. అనంతరం పొట్టపల్లి ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటి సంరక్షించినందుకు హెచ్‌ఎం జయశ్రీని సన్మానించా రు. ఎంపీఓ అమీర్‌ఖాన్, గంగామణి పాల్గొన్నారు.



లోకేశ్వరం: పనులు పరిశీలిస్తున్న దయానంద్

ఖానాపూర్: మండలంలోని ఎక్బాల్‌పూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో రత్నాకర్ రావు పరిశీలించారు. అనంతరం డ్రైడే లో భాగంగా పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యదర్శి అమీర్ హుస్సేన్, చంద్రకళ తదితరులు ఉన్నారు.

క్రమశిక్షణ అలవర్చుకోవాలి

నిర్మల్‌టౌన్: విద్యార్థులు ఉన్నతస్థానాలకు వెళ్లాలంటే క్రమశిక్షణ అలవర్చుకోవాలని అదనపు ఎస్పీ ఉపేంద్రరెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్కే కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం వశిష్ఠ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చదువును నిర్లక్ష్యం చేయవద్దని విద్యార్థులకు సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ పద్మనాభగౌడ్, డైరెక్టర్ సత్యనారాయణగౌడ్, సెక్రెటరీ సరోత్తంరెడ్డి, ప్రిన్సిపాల్ అఖిలేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి

పీహెచ్‌సీల్లో వైద్యపరీక్షలు

సోన్: మండలకేంద్రంతోపాటు న్యూవెల్మల్ బొప్పారం పీహెచ్‌సీల్లో శుక్రవారం స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఈఎన్‌టీ వైద్యులు జయప్రకాశ్ సోన్‌లో కంటి పరీక్షలు, న్యూవెల్మల్‌లో చర్మవ్యాధి నిపుణురాలు గాయత్రి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు రాజశేఖర్‌రెడ్డి, హెచ్ఈఓ దాజిబా, వైద్యసిబ్బంది నిర్మల రాజేశుడు, రాము, భోజన్న, ఏఎన్‌ఎం, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్: స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా దస్తురాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్టు శైలజ 38 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, హెచ్ఈఓ కన్నయ్య, హెల్త్ సూపర్‌వైజర్ లలిత, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



న్యూవెల్మల్ పీహెచ్‌సీలో పరీక్షిస్తున్న వైద్యులు

బీటీ రోడ్డు మంజూరుకు వినతి

కడెం: మండలంలోని బెల్లాల్ చౌరస్తా నుంచి పెద్దబెల్లాల్, చిన్నబెల్లాల్ మీదుగా నర్సింగాపూర్ వరకు కొత్త బీటీ రోడ్డు నిర్మించాలని బీసీ యూత్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాదాని రమణయాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికులతో కలిసి ఖానాపూర్‌లోని ఆర్అండ్‌బీ డీఈ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వెంకట్, కొత్తపల్లి రాజేశ్వర్, శేఖర్ తదితరులున్నారు.

బెల్ట్ టెస్టులు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో విద్యార్థులకు శుక్రవారం తైక్వాండో ప్రమోషన్ బెల్ట్ టెస్టులు నిర్వహించారు. తైక్వాండో అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ అక్షయ్ దయాత్ నేతృత్వంలో నిర్వహించిన ఈ పోటీల్లో శ్రీ చైతన్య, భాష్యం పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నిర్మల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, మాస్టర్ నాగరాజు, తైక్వాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సోమేశ్వర్, శిక్షకులు వెంకట్, శ్రీనివాస్, తిరుపతి, సూర్య పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు

ముధోల్: మండలంలోని ఆష్ట, ఓని, కొట, గన్నోబ్రహ్మణ్‌గాం గ్రామాలకు వెళ్లే రోడ్లు దెబ్బతినడంతో గ్రామస్తులు ఎమ్మెల్యే రామారావు పటేల్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే స్పందించి శుక్రవారం పలు గ్రామాల్లో తాత్కాలికంగా మరమ్మతు చేయించారు.

మొక్కలతోనే మానవ మనుగడ

నిర్మల్‌ఖిల్లా: మొక్కల సంరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యమని నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సుధాకర్ అన్నారు. శుక్రవారం వన మహోత్సవంలో భాగంగా కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు మొక్కలు నాటారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ యు.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మాక్‌పోలింగ్

భైంసారూరల్: మండలంలోని తిమ్మాపూర్ జెడ్పీహెచ్ పాఠశాలలో శుక్రవారం మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం సరితరెడ్డి పలు విషయాలను విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు వినాయక్‌రెడ్డి, రాము, సుధీర్, గంగన్న, గోపాల్‌రెడ్డి, విశ్వనాథ్, సుభాశ్, మారుతి తదితరులు ఉన్నారు.

సోషల్ మీడియాకు దూరం ఉండాలి

ఖానాపూర్: విద్యార్థులు సోషల్ మీడియాకు దూరం ఉండాలని ఎస్సై రాహుల్ గైక్వాడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మస్కాపూర్ కేజీబీవీలో భరోసాకేంద్రం ఆధ్వర్యంలో షీ టీం సభ్యులతో కలిసి విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. కేజీబీవీ ఎస్‌వో సునీతరాణి, సిబ్బంది ఉన్నారు.

హిందీ దివస్ వేడుకలు

తానూరు: మండలంలోని ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం హిందీ దివస్ నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం హజరే శంకర్ హిందీ భాష ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన శంకర్‌ను తోటి ఉపాధ్యాయులు సన్మానించారు. భూమన్నయాదవ్, సుదర్శన్, రవీందర్ సుజాత దేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

నిర్మల్‌టౌన్: ప్రధాని మోదీ పుట్టినరోజును పురస్కరించుకొని సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లాకేంద్రంలోని విజయ హై స్కూల్‌లో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు

సంక్షిప్త వార్తలు

ప్రదానం చేశారు. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రజిని, ఉపాధ్యక్షురాలు అలివేలు మంగ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆడేపు లలిత, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

దేగాంలో వైద్యశిబిరం

భైంసారూరల్: బీజేపీ చేపట్టిన సేవా పక్వాడ్‌లో భాగంగా మండలంలోని దేగాం గ్రామంలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యురాలు సుమాయ పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. బీజేపీ మండల అధ్యక్షురాలు సుష్మా రెడ్డి, ఏఎన్‌ఎంలు,నాయకులు పాల్గొన్నారు.

లింబా(కె)లో స్వచ్ఛభారత్

కుంటాల: ప్రధాని మోడీ జన్మదినం పురస్కరించుకొని మండలంలోని లింబా(కె) గ్రామంలో బీజేపీ నాయకులు శుక్రవారం స్వచ్ఛభారత్ చేపట్టారు. తూర్పు ముఖి హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. సాయి సూర్యవంశీ, దాసరి సాయన్న, దత్తు పటేల్, న్యాయవాది నరేశ్, మనోహర్, రాజు, రమేశ్, ప్రమోద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవలపై అవగాహన

సోన్: మండలంలోని న్యూవెల్మల్ బొప్పారం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎల్డీఎం రామ్‌గోపాల్ డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించారు. యూపీఐ పేమెంట్స్, చెక్‌బుక్ లావాదేవీలు వివరించారు. హెచ్‌ఎం విద్యాసాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

కుభీర్: కుభీర్‌లోని విఠలేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 17న భజనలు చేస్తున్న వారిని బెదిరించిన మరోవర్గానికి చెందిన యువకులపై చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై రాంచందర్‌కు ఫిర్యాదు చేశారు. ఇతరులు ఆలయంలో వచ్చి బెదిరించడం సరికాదని.. పోలీసులు రావడంతో వారు వెళ్లిపోయారని పేర్కొన్నారు. మరోవర్గంవారు ఆలయంలోకి రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు రాజన్న, వివిధ సంఘాల నాయకులు దత్తాత్రి, అరవింద్, నాగలింగం, గంగాధర్ తదితరులు ఉన్నారు.

గౌడకులస్తుల ముందస్తు అరెస్ట్

నిర్మల్‌టౌన్: ఆర్మూర్ మండలం తాళ్లరాంపూర్‌లో గౌడ కులస్తులపై వీడీసీ ముసుగులో చేసిన దాడిని ఖండిస్తూ.. శుక్రవారం గౌడ కులస్తులు నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసనకు వెళ్లకుండా పట్టణంలోని అమరవేణి నర్సగౌడ్, పొన్నం నారాయణ గౌడ్‌ను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

సరుకులు అందజేత

ఖానాపూర్: పట్టణంలోని 11వ వార్డు పరిధి రాజీవ్ నగర్ కాలనీలో కిశోర్‌సింగ్ ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం బాధిత కుటుంబానికి బీజేపీ నాయకులు పడాల రాజశేఖర్ తన కుమార్తె నివేదిత పుట్టినరోజును పురస్కరించుకొని నెలరోజులకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. బీజేపీ నాయకులు మల్లయ్య, బుచ్చన్న, సంతోష్, సురేశ్, రాకేశ్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

వీడీసీ కార్యవర్గం

కుంటాల: మండలంలోని ఓలా గ్రామంలో వీ డీసీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎగ్గం న ర్సింలు, ఉపాధ్యక్షుడిగా నాళం మహేందర్, కోశాధికారిగా గంగాప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా మేతరి నర్సయ్య ఎన్నికయ్యారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షురాలు సుజాత

ఖానాపూర్: కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి ఆశావర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆశావర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాత అన్నారు. శుక్రవారం పట్టణంలోని విద్యానగర్ పట్టణ పార్కులో నిర్వహించిన ఆశావర్కర్స్ ఖానాపూర్ డివిజన్ సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఖానాపూర్ డివిజన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా అనసూయ, ఉపాధ్యక్షులుగా ఎస్.లక్ష్మి, దేవిక, శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఎం.కమల, సహాయ కార్యదర్శులుగా జ్యోతి, వినోద, భాగ్య, కోశాధికారులుగా స్వప్న, స్వాతి ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గంగామణి, పద్మ, లక్ష్మి, మమత ఉన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు


నిర్మల్‌టౌన్: పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అభిలాష అభినవ్‌కు జిల్లాలోని తాజా మాజీ జెడ్పీటీసీ సభ్యులు వినతిపత్రం అందించారు. 2023–24లో మండలాల్లో పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి మొత్తం రూ.6 కోట్ల 31 లక్షల నిధులు ఇప్పటికీ విడుదల కాలేదని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని.. సమస్య పరిష్కరించాలని కోరారు.

మృతుని కుటుంబానికి సాయం



బాధితులకు చెక్కు అందిస్తున్న నాయకులు


కుభీర్: కుభీర్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పని చేసిన మండలకేంద్రానికి చెందిన జంగిలి సాయన్న వేసవిలో మృతి చెందగా ఆయనకు పీఆర్టీయూ యూనియన్‌లో క్రియాశీల సభ్యత్వం ఉంది. ఆయన పేరిట మంజూరైన రూ.లక్ష విలువైన చెక్కును పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు టి.నరేంద్రబాబు.. సాయన్న భార్య జంగిలి లక్ష్మి, కొడుకు శివప్రసాద్‌కు శుక్రవారం కుభీర్‌లో అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారావు, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు లింగాల అరవింద్, కార్యదర్శి పిందే ఆనంద్, హెచ్‌ఎం గంగాధర్, దత్తాత్రి, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.



రాచాపూర్ సమీపంలో కోతకు గురైన సరస్వతి కాలువ



న్యూ వెల్మల్ సమీపంలో..



వడ్యాల్ సమీపంలో కాలువ దుస్థితి

సరస్వతి కాలువపై పట్టింపేది

లక్ష్మణచాంద: జిల్లాలోని పలు మండలాల రైతులకు వరప్రదాయిని సరస్వతి కాలువ. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు సోన్, లక్ష్మణచాంద మండలాల పరిధిలో కాలువకు పలుచోట్ల గండ్లు పడ్డాయి. లక్ష్మణచాంద మండలం వడ్యాల్, రాచాపూర్ గ్రామాల సమీపంలో, సోన్ మండలం న్యూవెల్మల్ సమీపంలో కాలువ కోతకు గురైంది. మరమ్మతులు చేపట్టాలని రైతులు ఇప్పటికే ఇరిగేషన్ అధికారులకు విన్నవించారు. కానీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే గండ్లు పూడ్చాలని అన్నదాతలు కోరుతున్నారు.